

కేటీదొడ్డి మండలంలోని మల్లాపురం తండాలో డ్యాన్స్ చేస్తూ ఎమ్మెల్యే బండ్లకు స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు

- నాటి పరిస్థితులను బేరీజు వేసుకోండి
- కాంగ్రెస్ వస్తే రాబంధుల రాజ్యమే..
- ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
- బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- గట్టు, కేటీదొడ్డి మండలాల్లో జోరుగా ప్రచారం

# అప్పుడెట్లుండె.. ఇప్పుడెట్లుంది..?

గట్టు, నవంబర్ 15 : 2014కు ముందు, ఆ తర్వాత జరిగిన అభివృద్ధిని గమనించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రజలకు సూచించారు. ప్రచారంలో భాగంగా గంగిమాన్‌దొడ్డి, సల్కాపురం, ఎల్లందొడ్డి, తారాపురం, జోగన్‌గట్టు గ్రామాల్లో ఆయన పర్యటించగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచార రథంపై నుంచి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఎట్లుండెనో అందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో పింఛన్ ఎంత వచ్చేదో కూడా అందరికీ అవగతమన్నారు. పింఛన్‌ను పెద్ద మొత్తంలో పెంచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతుబంధు, రైతుబీమా ద్వారా రైతు సంక్షేమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కాంగ్రెస్ వస్తే రాంబందుల రాజ్యం ఏర్పడుతుందని, స్కాంలకు మళ్లీ మార్గం సుగమం అవుతుందన్నారు. వలసలకు నిలయంగా ఉన్న గట్టు మండలం నేడు ప్రాజెక్టులు, రిజర్వాయర్ల ఏర్పాటుతోపాటు 24 గంటల కరెంట్‌తో సస్యశ్యామలం అయ్యిందన్నారు. గట్టు ఎత్తిపోతల పూర్తయితే గట్టు, కేటీదొడ్డి మండలాలు కోనసీమను తలపిస్తాయన్నారు. బీఆర్ఎస్‌తోనే మరింత సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. కేవలం ఓట్ల కోసం వచ్చే ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. తనను ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ శ్యామల, వైస్ ఎంపీపీ సుమతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకటేశ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హనుమంతునాయుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నాయకులు మోహన్‌గౌడ్, బస్వరాజు, రామాంజనేయులు, బజారి, రామునాయుడు, హనుమంతురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పదేండ్లలో పరుగులు పెట్టిన అభివృద్ధి

కేటీదొడ్డి, నవంబర్ 15 : పదేళ్లలో అభివృద్ధిని పరుగులు పెట్టించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్న విషయం అందరికీ తెలుసని, అయినప్పటికీ కావాలనే నిందలు వేస్తున్నారని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మల్లాపురం, మల్లాపురం తండా, సిద్దోనిపల్లి, చింతలకుంట, సోంపురం, యర్సన్‌దొడ్డి, సుల్తాన్‌పురం, కుచినెర్ల, నందిన్నె, గువ్వలదిన్నె, కేటీదొడ్డి గ్రామాల్లో ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో జెడ్పీ చైర్‌పర్సన్‌గా నాలుగేండ్లు పదవి అనుభవించి, మా ప్రభుత్వాన్ని పొగిడిన ఆమె.. పదవి కోసం కాంగ్రెస్‌లో చేరి ఇప్పుడు అదే ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే మరో 50 ఏండ్లు వెనక్కు వెళ్తామన్నారు. ప్రజలు గతాన్ని గుర్తుంచుకొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సంక్షేమం కనుమరుగవుతుందన్నారు. అనంతరం చింతలకుంటకు చెందిన 30మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, గట్టు, కేటీదొడ్డి జెడ్పీటీసీలు శ్యామల, రాజశేఖర్, వైఎస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు హనుమంతు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉరుకుందు, ఉపాధ్యక్షులు వెంకటేశ్ గౌడ్, రంగారెడ్డి, వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు టీచర్ గోవిందు, సర్పంచులు హనుమంతు, ఆంజనేయులు, అంబిక, శంకరమ్మ, తిక్కన్న, గోపాల్‌యాదవ్, చిన్నబీమరాయుడు, మహేదేవి, పావని, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సల్కాపురంలో ఎమ్మెల్యే ప్రసంగం వింటున్న మహిళలు



గంగిమాన్‌దొడ్డిలో యువకులతో ఎమ్మెల్యే బండ్ల



పెద్ద ధన్వాడలో ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ చల్లా, అభ్యర్థి విజయుడు

# అభివృద్ధికి అండగా నిలవాలి

- కేసీఆర్ పాలనలోనే పల్లె, పట్నంలో ప్రగతి
- బోయలకు అండగా బీఆర్ఎస్ సర్కారు
- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి
- మనం బాగుకోసం బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలి
- అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు

రాజోళి, నవంబర్ 15 : సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడిని ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కోరారు. బుధవారం రాజోళి మండలంలోని మాన్‌దొడ్డి, నసనూర్, చిన్న ధన్వాడ, పెద్ద ధన్వాడ, పచ్చర్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా, విజయుడికి ఆయా గ్రామాల ప్రజలు పటాకులు కాల్చుతూ డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం చల్లా మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గ రైతులకు సీఎం కేసీఆర్ తుమ్మిళ్ల ఎత్తిపోతలతో అండగా నిలిచారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో అమలైన పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి విజయుడిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ గెలుపుతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించమే లక్ష్యంగా మూడు ప్రాజెక్టులు ఏర్పాటు చేసే బాధ్యత తనదేనని, గట్టు రిజర్వాయర్ పూర్తి కాగానే ఆర్డీఎస్‌కు లింక్ ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కేసీఆర్ పాలనలో గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ వాటి రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. మరోసారి బీఆర్ఎస్ గెలుపునకు పల్లెలు అండగా నిలవాలని కోరారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు పల్లెల్లోకి వచ్చి ఎస్టీ జాబితాలో చేరుస్తామని బోయలకు చెబుతున్న గాలి మాటలను నమ్మొద్దని, వారికి అండగా నిలిచేది కేసీఆర్ ఒక్కడేనని వివరించారు. విజయుడి గెలుపును కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### రైతులకు అండగా బీఆర్ఎస్ సర్కారు

వడ్డేపల్లి, నవంబర్ 15 : బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటుందని ఎమ్మెల్సీ చల్లా అన్నారు. బుధవారం తనగల, జూలేకల్ స్టేజి, జూలేకల్, జక్కిరెడ్డిపల్లె, తిమ్మాజిపల్లె, రామాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయుడిని గెలిపిస్తే మూడు రిజర్వాయర్లను పూర్తి చేస్తామని మాట ఇచ్చారు. ప్రతిపక్షాలు వాల్మీకులను తప్పుదోవ పట్టిస్తున్నారని, వారి కుట్రలను గమనించాలన్నారు. ప్రజలు ప్రచారంలో అభ్యర్థి వెంట స్వచ్ఛందంగా తిరుగుతూ గెలిపిస్తామని మాట ఇచ్చారు. జూలేకల్‌లో మహిళలు, వృద్ధులు డ్యాన్స్ చేస్తూ స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు విష్ణురెడ్డి, రవిరెడ్డి, శ్రీనివాసులుగౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, మాణిక్యారెడ్డి, నరేందర్‌రెడ్డి, పెద్ద స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

- గద్వాల నుంచి 20మంది, అలంపూర్ నుంచి 13మంది బరిలో..
- ఓటుహక్కు చాలా విలువైనది..
- జిల్లాలో ఎన్నికల విధుల్లో 2,848మంది

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- విలేకరుల సమావేశంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల, నవంబర్ 15 : జిల్లాలో జరిగే సాధారణ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి నామినేషన్ల పక్రియ పూర్తి కావడంతో పరిశీలన, విత్‌డ్రా పూర్తయ్యిందన్నారు. గద్వాలకు సంబంధించి 20మంది అభ్యర్థులకు గానూ ఎవరూ నామినేషన్లు ఉపసంహరించుకోలేదన్నారు. అలంపూర్‌లో 18మందికి గానూ ఐదుగురు విత్‌డ్రా చేసుకోగా 13మంది బరిలో నిలిచారన్నారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా జరగడానికి ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ టీంలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే ఆ సమాచారాన్ని సీ-విజిల్ యాప్ ద్వారా తమకు చేరవేయొచ్చన్నారు. ఫొటో, వీడియో తీసి ఆ సమాచారాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేస్తే 100 నిమిషాల్లో అక్కడికి చేరుకొని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1950 ఓటర్ల సమాచారం కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈనెల 30న ఉదయం 7 నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు చాలా విలువైనదని, దానిని మద్యం, నగదు ఇతర ప్రలోభాలకు లోనై అమ్ముకోవద్దని, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లు విధిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఓట్లను కొనడానికి ప్రయత్నించే రాజకీయ నాయకులకు ఏడాదిపాటు జైలుశిక్షతోపాటు జరిమానా విధిస్తారని వివరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలు జరిగితే వెంటనే సీ-విజిల్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. జిల్లాలో 2,848 మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటారన్నారు. వీరితోపాటు వివిధ టీంలలో వెయ్యిమందికి పైగా పని చేస్తారన్నారు. గద్వాల నియోజకవర్గంలో 34 రూట్‌లు ఏర్పాటు చేసి 34మంది అధికారులను నియమించామన్నారు. అలంపూర్‌లో 31 రూట్లకు 31మంది అధికారులను నియమించామన్నారు. 12మంది స్టాటిస్టిక్స్ అధికారులు చెక్‌పోస్టుల వద్ద ఉంటారన్నారు. ఎక్కడైనా నగదు పట్టుబడితే గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాలన్నారు. సరైనా ఆధారాలు ఉంటే వాటిని తిరిగి ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకు 58 కేసులు నమోదు చేసి రూ.1,20,87,425 నగదు సీజ్ చేయగా, 55మంది సరైనా ఆధారాలు చూయించారని తెలిపారు. ఎక్కడైనా రాజకీయ నాయకులు నగదు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే తమకు తెలియజేసి సహకరించాలని కోరారు. స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

SVS హాస్పిటల్ మహబూబ్‌నగర్
ప్రపంచ మధు మేహ దినోత్సవం - World Diabetes Day
ఉచిత మధు మేహ వైద్య శిబిరం - Free Diabetic Health Camp
16-11-2023 గురువారం, ఉ॥ 9.00 am నుండి సా॥ 4.00 pm, వరకు
SVS హాస్పిటల్‌లో ఉచిత మధు మేహ వైద్య శిబిరం ఏర్పాటు చేయబడినది. ఈ వైద్య శిబిరంలో మెడిసిన్, సర్జరీ, ఆర్థోపెడిక్స్, నెఫ్రోలజీ, న్యూరాలజీ మరియు కంటి వైద్య విభాగాల డాక్టర్లతో పాటు న్యూట్రిషన్ విభాగ స్పెషలిస్ట్ లు కూడా వైద్య సేవలకు, సలహాలకు, సూచనలకు అందుబాటులో ఉంటారు. ఉచిత డాక్టర్ సంప్రదింపులతో పాటు క్రింద తెలుపబడిన వైద్య పరీక్షలు ఉచితంగా చేయబడును.
• FBS • PPBS • GRBS • ECG • Micro Albumin • Fundus Examination • Serum Creatinine
గమనిక: అవసరమున్న వారికి క్రింది పరీక్షలు తక్కువ రేటుకే చేయబడును.
Dopler (Single Limb) - Rs.800/- - Rs.400/-
Dopler (Both Limbs) - Rs.1600/- - Rs.800/-
Dexa Scan - Rs.3000/- - Rs.900/-
వివరాలకు 7893888529 / 6303444232 నంబర్ల పై సంప్రదించగలరు.
Dept of General Medicine & Dept of Nutrition